జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 7 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9


## సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)*

సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు మిగతా 2లో...



## క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే, ఐటీడీఏ పీవో బి.రాహుల్



2లో...



## టేకులపల్లి మండలంలో

# ఎమ్మెల్యే కోరం విస్తృత పర్యటన

**పలు గ్రామాల్లో సిసి రోడ్లుశంకుస్థాపనం**

**లక్ష్మీపురం ఆంజనేయ స్వామి గుడిలో ఎమ్మెల్యే పూజలు**

**జంగాలపల్లి గ్రామస్తులతో మంచి చెడులు మాట్లాడిన ఎమ్మెల్యే కోరం**

*టేకులపల్లి, డిసెంబర్ 6,ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండలంలో పలు గ్రామాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించి సీసీ రోడ్డు,బిటీ రోడ్ శంకుస్థాపన అభివృద్ధి పనులను ప్రారంభించారు. తూర్పుగూడెంలో ఎన్ఆర్ఈజి నిధులతో సీసీ డ్రైన్ నిర్మాణానికి 5 లక్షరూపాయలతో,ప్రేగల్లపాడు గ్రామపంచాయతీలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, రాంపురం తండా ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన,కొత్తతండాలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో 15 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, టేకులపల్లి బ్రహ్మంగారి వీధిలో, గోలియా తండా పోలీస్ స్టేషన్ పక్కన ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ పనుల శంకుస్థాపన,లచ్చతండా, లక్ష్మీపురం,బర్లగూడెం,జంగాలపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు.లక్ష్మీపురంలోని ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి టెంకాయలు కొట్టారు. జంగాలపల్లి లో భోజనాల అనంతరం జంగాలపల్లి గ్రామస్తులతో వారి యొక్క స్పందన,

మిగతా 2లో...

## సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం ఎమ్మెల్యే పాయం

*గుండాల, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)*



అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమ ఫలాలను ఒక్కొక్కటిగా అందిస్తున్నామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం నాడు మండలంలోని కాచనేపల్లి గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో కోటి 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు అనంతరం జగ్గుతండా నుండి లక్ష్మీదేవి పల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తూ ముందుకు పోతుందని అందులో భాగంగానే మహిళలకు ఉచిత సౌకర్యంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం మిగతా 2లో...

## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్



### జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్

*భద్రాచలం,డిసెంబర్ 6, (ప్రజాజ్యోతి ):*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైనవని భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ స్మరించుకున్నారు.శుక్రవారం కోర్ట్ ప్రాంగణంలో అంబెడ్కర్ వర్ధంతి నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.న్యాయమూర్తి మాట్లాడుతూ అంబెడ్కర్ రాజ్యాంగ నిర్మాత ,న్యాయ కోవిధుడు,గొప్ప మానవతావాదిగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత

**జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉంచాలి**

**జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)*




జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు, షాపింగ్ మాల్ లో తదితర

మిగతా 2లో...

## సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడి,పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా లోని ప్రతి మండలం లోని ప్రతి గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నవి పాడి పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అనే ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. అజోల్ల పెంపకం, పశుగ్రాసం పెంపకం పై దృష్టిసారించి వృద్ధి చేయడానికి కృషి చేయాలన్నారు. డిసిసిబి, నాబార్డ్ వారి సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మత్స్య శాఖ అధికారులు ఆసక్తిగల మహిళలకు చేపల పెంపకం పై శిక్షణ ఇవ్వడం, నాబార్డ్ ద్వారా చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు రుణ సహాయం అందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో మొక్కజొన్న ఆకుల ద్వారా దానా తయారీ పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు చేపల పెంపకం దానా తయారీ పరిశ్రమలపై అవగాహన కల్పించాలని అన్నారు. డిసిసిబి, నాబార్డ్ తమ పరిధిలో నూతన ఆలోచనలను పెంపొందించడంతో పాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుల క్రింద పత్తి విత్తనాల నుండి ఆయిల్ సేకరణ పరిశ్రమ, చేపల దాన తయారీ పరిశ్రమ, పాడి పరిశ్రమ, కమ్యూనిటీ పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ అధికారులు జిల్లాలో 150 చేపల పెంపకం యూనిట్ లో స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ (నాబార్డ్ ) సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)

అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్ర మైన కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారం లోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని, ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదులను జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు, వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి, విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది, హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరాలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం ఎమ్మెల్యే పాయం





(మొదటి పేజీ తరువాయి...)

రైతులకు బోనస్ వెంటనే ఇస్తున్నామని అన్నారు ఉచిత కరెంటును అందించడమే కాక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి యాప్ను ప్రారంభించడం జరిగిందన్నారు తన నియోజకవర్గంలో నిరుపేదలకు 3500 మొదటి విడతగా అందిస్తామని గిరిజన ప్రాంతమైనందున ఐటీడీఏ పరిధిలో అదనంగా 15000 లైన్ల నిర్మాణం చేపట్టబోతున్నట్టు అయిన ప్రకటించారు గత ప్రభుత్వం అప్పులను అంటగట్టితే అప్పులను కట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తూ ప్రజల మధ్యలో ప్రజా పాల నిర్వహిస్తున్నామన్నారు తమది ప్రజా ప్రభుత్వమని అన్నారు సంక్షేమాల విషయంలో ఎవరిని ఎవరికీ మోసపోవద్దని ఎవరికి ఏ ఒక్క రూపాయి ఇవ్వవద్దని ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని ఎవరిని నమ్మి మోసపోవద్దు అన్నారు నిరుపేదలు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరికి ఇల్లు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇమ్మానియేల్ ఐటిడిఏ డిరాజు పంచాయితీరాజ్ డి రామనాథం ఏఈలు శ్రీకాంత్ వంశీ ఎంపీఓ రెడ్డి పార్టీ నాయకులు ఖదీర్ పద్మ ధారా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే, ఐటీడీఏ పీవో బి.రాహుల్





**దమ్మపేట, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి);** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఐటీడీఏ పిఓ బి.రాహుల్ తో కలసి ప్రారంభించారు.ఈ క్రమంలో పాఠశాల విద్యార్థినులు ఆట,పాటలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినులతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యే జారే భోజనానికి ముందుగా ప్రార్థన నిర్వహించి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా నైపుణ్యం లో అద్భుత ప్రతిభను కనబరిచే అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు క్రీడా ప్రాంగణం లేదనే విషయం తన దృష్టికి వచ్చిన తక్షణమే సదరు గ్రామస్తులైన వగ్గేల జనార్ధన్ రావును సంప్రదించగా పాఠశాల ప్రక్కనే ఉన్న ఆయన స్థలంలో కొంత భాగాన్ని విరాళంగా ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, వగ్గేల జనార్ధన్ రావు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వాసం వాణి శ్రీనివాసరావు,మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తధితరులు.

## టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన





(మొదటి పేజీ తరువాయి...)

గ్రామస్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. టేకులపల్లి మండలం కేంద్రంలోని గోలియా తండ వాగ్గోడు తండాలో చింత కోటయ్య అనే వ్యక్తి చనిపోయిన విషయం వారి ఇంటికి పోయి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేచేశారు. తూర్పు గూడెం నుంచి స్టేషన్ బేతంపూడి వెళ్లే దారి మధ్యలో వాగు హై లెవెల్ వంతెనను నిర్మించాలి అని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను తూర్పుగూడెం ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సానుకూలంగా స్పందించి నా సాయశక్తుల ప్రయత్నించి ప్రజలకు ఇబ్బంది పడకుండా రాష్ట్రప్రభుత్వానికి తెలిపి బ్రిడ్జిను నిర్మించే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్,జిల్లా మహిళా ఉపాధ్యాయులు మండల రజిని, స్పెషల్ ఆఫీసర్ ముత్తయ్య,ఎంపీఓ గణేష్ గాంధీ, ఏపీఓ కాలాంగి శ్రీనివాస్ , మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మండల నాయకులు ఈది గణేష్, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, నర్సింగ్ లక్ష్మయ్య, మధు,బన్సీ, కోటి, విజయ్, మురళి, బికులాల్, సుదీప్, సర్దార్, బానోతు రవి, కోరం హనుమంతు, మధుబాబు, రజియా బేగం, సరిరాం, బొడ్డు అశోక్, శివ, ఉద్దై, రావూరి సతీష్, సునీల్, గోవర్ధన్, కోటి, సురేందర్, వెంకట్ ,మంగీలాల్ ,వెంకన్న, చందర్ సింగ్, ఈశ్వర్, పవన్, గణేష్, శేఖర్, రాందాస్, కళ్యాణ్, క్రాంతూ, మోహన్, సామినేని సాయి కాంట్రాక్టర్ ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓ యుగ పురుషుడు

### సింగరేణి డైరెక్టర్ పా జి. వెంకటేశ్వర రెడ్డి



*కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ):*

భారతదేశాన్ని నవయుగంగా మార్చేందుకే జన్మించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఓ యుగ పురుషుడని సింగరేణి డైరెక్టర్ పా జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలోని ఎస్సి, ఎస్టి లైజనింగ్ సెల్ లో అంతోటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం, కృషి దేశానికి ఇచ్చిన విలువలు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సామాజిక. ఆర్థిక , రాజకీయ పున:నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి సంపూర్ణ సమాజానికి సమానత్వం , హక్కుల సమానతను అందించే మార్గాన్ని చూపించారన్నారు. అంబేద్కర్ ఆలోచన సింగరేణి కార్మికుల హక్కుల విషయంలో కూడా చాలా ప్రాధాన్యత కలిగి ఉందని అన్నారు. అతని బృహత్తర కృషి భారత రాజ్యాంగ రూప కల్పనలో కీలకమైందని తెలిపారు. అతని ఆలోచన, అనుభవాలు, సిద్ధాంతాలు దేశంలో సామాజిక మార్పు కోసం ఓ ఆధారంగా ఏర్పడ్డాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ అండ్ పి ఎం జిఎం బత్తుల శ్రీనివాస్, సి ఎం ఓఐ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి, ఈ అండ్ ఎం జిఎం తిరుమలరావు, కార్పోరేట్ లైజనింగ్ ఆఫీసర్ మాల కొండయ్య, హతిరామ్, డిజిఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, ఎస్ఓటూ డెరెక్టర్ పా సుశీల్ కుమార్, పాలడుగు శ్రీనివాస్, ఎండి .రజాక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కూనంనేని

### రూ. 2. 15కోట్ల విలువచేసే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి

### సిఎం ఆర్ఎఫ్ లబ్దిదారులకు 40. 50లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే



*కొత్తగూడెం మునిసిపాలిటీ, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్ధిదారులకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గపరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 215మంది లబ్ధిదారులు రూ.2.15కోట్ల విలువ చేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, అదేవిధంగా 110 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ కుంచి మంజూరైన రూ.40.50లక్షల విలువ చేసే చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో పంపిణీ చేశారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని, ఆడపిల్లలకు వివాహం చేయడం భారంగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో ఈ పథకం తల్లిదండ్రులకు ధైర్యాన్ని అందిస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు తులం బంగారం పాత, కొత్త లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితిలో వైద్యం చేయించుకున్న తర్వాత అందించే సిఎం రిలీఫ్ ఫండ్ పరిమితిని ఎత్తివేసి పూర్తిస్థాయిలో చేసిన ఖర్చును అందించాలని కోరారు. కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ అదేవిధంగా సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులో సాంకేతిక సమస్యల వల్ల చాలా జాప్యం జరుగుతోందని దీని అధిగమించే చర్యలకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ఆస్పత్రి యాజమాన్యాలు పూనుకువాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ ధర్మ రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

---

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

### ఏడాది పాలనలో సంక్షేమ పథకాలు అభివృద్ధి సమానంగా ప్రజలకు అందించాం

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న



*కొత్తగూడెం, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ):*

రాష్ట్రంలో సంవత్సర పాలనలో సంక్షేమ పథకాలు అభివృద్ధి సమానంగా ప్రజలకు అందించామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజాపాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన మహిళా మణులతో కలిసి రైల్వే స్టేషన్ సెంటర్ లోని ఇందిరాగాంధీ, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతూ నాటి రాక్షస పాలనను పక్కకు పెట్టి ప్రజాపాలన ను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనీ, బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అన్ని శాఖలను విచ్చినం చేసిందని బిఆర్ఎస్ రాష్ట్రాన్ని చేసిన విచ్చిన్నాని బాగు చేస్తునే మరో ప్రక్క ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500కే గ్యాస్ సిలిండర్ అందించడం , ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని, ప్రజా పాలనలో ప్రజాదర్బార్, అభయహస్తం, ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగంలో రైతుల కొరకు రైతు రుణమాఫీ చేయడం, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయడం, రైతు భరోసా అందించడం గానీ, పంటల బీమా అందించడం , సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం , కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, అదేవిధంగా గడిచిన సంవత్సర కాలంలోనే 50 వేల ఉద్యోగాలను నియమించడం జరిగిందని అన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, గతంలో ఆట బొమ్మగా చూసిన టిఎస్పిఎస్సి ని ప్రక్షాళన చేసి విద్యార్థుల జీవితాలు ఆగమ్య గోచరంగా కాకుండా బలంగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూ ఎగ్జామ్ లు, నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, విద్యుత్ సబ్సిడీ, స్కాలర్షిప్ పథకాలకు 60 వేల కోట్లు ఖర్చు చేసిందని, ఆమె అన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు, విద్యార్థినిలకు, బాలికలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇంత చేస్తున్న కూడా ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కండ్లకు కనిపించడం లేదా అని దేవిప్రసన్న ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రజిని, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శులు దివ్య, జ్యోతి, సరిత, బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు బర్ల నాగమణి, సున్నం లక్ష్మి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు బడుగు కృష్ణవేణి, పద్మశ్రీ, పార్వతి, రేణుక, స్వరూప, సౌజన్య, ప్రియాంక, మోకాళ్ళ వెంకటమ్మ, శ్రీలక్ష్మి, సావిత్రి, సుగుణ, హైమావతి, విద్య, మాజీ సర్పంచ్ అనూష, తాటి పద్మ, పుష్పలత, కొల్లు పద్మ, లలిత, మున్ని, లక్ష్మి, శ్రీదేవి, మాజీ సర్పంచ్ సంధ్య, సుప్రియా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

---

## రాజ్యాంగ రక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

### అంబేద్కర్ కు మనమిచ్చే నివాళి అదే

### సిపిఎం నాయకులు కారం పుల్లయ్య



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )*

భారత రాజ్యాంగం పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 168వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన ప్రజాస్వామ్యంపై దాడి పెరిగిందని అన్నారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన రాజ్యాంగపరమైన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అండతో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మతోన్మాదులు, మనువాదులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరలిజాన్ని ధ్వంసం చేస్తుందని విమర్శించారు. ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం రాజ్యాంగం పటిష్టంగా అమలు చేయాలని అందుకు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరు పై ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై. వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు కోదాడ శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎంవీఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతికి రోటరీ ఆర్థిక సహాయం



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )*

నిరుపేద కుటుంబంకు చెందిన ముస్లిం యువతీ వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థిక సహకారం చేసింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన్, జమాలుద్దీన్ ముస్లీమ్ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహానికి సంబంధించి రోటరీ క్లబ్ భద్రాచలం రొటేరియన్స్ రూ. 18,000 ఆర్థిక సహకారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో యువతి తల్లి ఫర్జానాకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, కార్యదర్శి నూకల విద్యాసాగర్, రోటి క్లబ్ మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ తోటమళ్ళ బాలయోగి, సభ్యులు బందు.నరసింహ రావు, వెంకటస్వామి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే: పాయం రవి వర్మ



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )*

శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివాసి సంఘాల ఐక్యవేదిక(జేఏసీ ) ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయం రవివర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 5వ షెడ్యుల్ లో పొందు పరిచిన ప్రత్యేక నిబంధనలను అమలు పరచడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మరియు ప్రాథమిక హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇవి అమలు జరిగినప్పుడే బిఆర్ అంబేద్కర్ కి అసలైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ అధ్యక్షులు కుంజ శ్రీను, నాయక పోడు సేవా సంఘం డివిజన్ నాయకులు జగ్గా పుల్లయ్య, భద్రాచలం ఆదివాసి సమితి సీనియర్ నాయకులు చిచ్చడి సత్యనారాయణమూర్తి, నాయకులు, ఆదివాసిలు పాల్గొన్నారు.

## తెల్లం సీతమ్మ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )*

భద్రాచల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై, శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన తెల్లం సీతమ్మని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కాంగ్రెస్ నాయకుల్ళు ఎండి జిందా , ఎండి నవాబ్ ఘనంగా సత్కరించి, ఆత్మీయ శుభాకాంక్షలు అందజేయడం జరిగింది. చైర్మన్ సీతమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు ,మామిడి పుల్లారావు, భీమవరపు వెంకట్ రెడ్డి ,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం

# నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

### –రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

*పాల్వంచ, డిసెంబర్ 6, (ప్రజాజ్యోతి ):*



పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు, సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు, స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్బంగా కొత్వాల మాట్లాడుతూ అంటరాని తనంపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అనీ, రాజ నీతి జ్ఞుడు, న్యాయకోవిదుడు, ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, బండి నాగరాజు, అఖిల భారత ఎస్సీ / ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ దేవ దాస్, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, ముళ్ళపూడి రాజేంద్ర కుమార్, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు, స్కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, స్కె బాషా, మాలోత్ కోటి నాయక్, జమాల్ సైదులు, మిరియాల వెంకటేశ్వర్లు, ఎలకా రామస్వామి, కొత్తపల్లి శ్రీను, కొలపూడి ప్రవీణ్, సందీప్, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా డా"బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

*అశ్వాపురం, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి*



సమ సమాజ స్థాపకుడు, నిస్వార్థపరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలతో ఘన నివాళి అర్పిస్తూ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు అశ్వాపురం మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ మాలజన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు, రాజనీతజ్ఞుడు అంటరానితనం పై, అలుపెరగని పోరు చేసిన డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెట్టి మల్లేష్, దేవరాజ్ , షారుక్ పాషా, నరసింహారావు, రమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*జూలూరుపాడు, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి )*



జూలూరుపాడు మండల కేంద్రం నందు ఘనంగా నివాళులు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత దేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా క్రియాశీలక ఉద్యమాలు ప్రారంభించారని , ప్రజా తాగునీటి వనరులు తెరిచేందుకు ప్రజా ఉద్యమాలు మరియు పాదయాత్ర ప్రారంభించారనీ హిందూ దేవాలయంలో ప్రవేశించే హక్కు కోసం పోరాటాన్ని కూడా బాగా కృషి చేశారనీ, అతని రచనల్లో ఎవరు శూద్రులు అనే పుస్తకాన్ని గొప్పగా రచించారనీ, దానికి ఆయన కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసి భారత రాజ్యాంగాన్ని చక్కగా రూపొందించారనీ భారత ప్రభుత్వం అంతా కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాని అత్యంత ప్రామాణికంగా తీసుకున్నదనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదుగు సుగుణ రావు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మోదుగు ఆదాం, నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, ధరావత్ రాంబాబు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, వందనపు సత్యనారాయణ, బోడ నాగరాజు, కోట కుమార్ బాబు, రజక సంఘం నాయకులు ముదిగొండ వెంకటప్పయ్య, దేవర కొండ కిరణ్, దళిత ఉద్యోగ సంఘం నాయకుడు మోదుగ మణికుమార్, జగన్, లాకావత్ రమేష్, దాసరి నాగయ్య, మాలోతు నరసింహారావు (స్వామి), మైబు, మాడుగుల నాగరాజు, మైనార్టీ నాయకులు షేక్ షేదిక్, గోలి సిలువరాజు, ఇల్లంగి సుందర్ , పత్తిపాటి యోహాన్, మంద దేవేందర్, పోతురాజు నరసింహారావు, మంద మోషే, వేల్పుల ముఖేష్, తదితరులు పాల్గొన్నారు

## (ఎన్ఎండిసి)లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*పాల్వంచ(రూరల్), డిసెంబర్06, (ప్రజా జ్యోతి ):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణం, నవభారత్ లోని (ఎన్ఎండిసి) ప్లాంట్ లో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్లాంట్ ఇంచార్జి శ్రీధర్, (ఐఎన్టీయుసి) యూనియన్ ప్రధాన కార్యదర్శి బాణోత్ బాలు నాయక్ ఎన్ఎండీసీ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఆఫీసర్ రాజు, (ఐఎన్టియుసి )యూనియన్ ఉపాధ్యక్షుడు భద్రం, కార్మికులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట పోస్ట్ ఆఫీసులో స్టాంపుల కొరత

### సిబ్బంది బాధ్యతారాహిత్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

*దమ్మపేట, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి )*

దమ్మపేట మండల కేంద్రంలో గల పోస్టాఫీసు లో కలుగుతున్న అసౌకర్యాల పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్నేహితులకు, చుట్టాలకు ఉత్తరాలు పోస్ట్ చేయడానికి పోస్ట్ ఆఫీసుకు వెళుతున్న ప్రజలకు స్టాంపులు లేవని, బయట కొనుక్కోవాలని సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పై అధికారులు స్పందించి సదరు సిబ్బంది పై చర్యలు తీసుకోని పోస్ట్ ఆఫీసు కార్యాలయాన్ని ప్రజా అవసరాలకు అనుగుణంగా మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా అమరజీవి కామ్రేడ్ మోరంపూడి బాబురావు వర్ధంతి

*దమ్మపేట, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)*



సిపిఎం పార్టీ నాయకులు, అమరజీవి కామ్రేడ్ మోరంపూడి బాబురావు 24వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ అధ్యక్షతవహించి, బాబురావు స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు .అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ పార్టీ అనేక విషయాలలో అదాని, అంబానీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ , దేశ ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలను, నిరంకుశ ధోరణిని అనుసరిస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తుందని ,ప్రమాదకరమైన విధానాల అవలంబిస్తున్న బిజెపితీరునుసిపిఎంపార్టీతీవ్రంగా ఖండిస్తుందని వెల్లడించారు. నూటికి 80శాతంగా ఉన్నశ్రమజీవులను, పేద రైతులను అనేక కష్ట,నష్టాలకు గురిచేస్తూ,వారిసంపదనదోపిడీచేసికార్పొరేట్లకు లాభాలు పెడుతుందని కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు.కేంద్ర ప్రభుత్వ విధానాలనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తూ, అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు జరుపుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని,పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలన్నీ ఏవి సరిగా అమలు కాలేదన్నారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సగం మంది కూడా కాలేదని,తెల్ల రేషన్ కార్డ్ ఉన్న మహిళలకు నెలకు 2500పథకం , ఆసరా పింఛన్ 4000 పెంపు ప్రకటించిన ఇవి ఏవీ అమలు కాకపోగా, గృహజ్యోతి ఉచిత గ్యాస్ పథకం 50 శాతం మందికి మాత్రమే అమలు అవుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 వంటి పథకాలను అటకెక్కించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయోత్సవ సభలు చేయడం మోసపూరిత చర్యగా సిపిఎం నాయకులు అభివర్ణించారు.ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని వక్తలు ఈక్రమంలో సిపిఎం నాయకులు డిమాండ్ చూశారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. లేకపోతే ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబురావు మిత్రబృందం మిత్రులు పర్వతనేని ప్రభాకర్ రాదు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు దొడ్డ చిన్న సత్యనారాయణ, దొడ్డ భాస్కరరావు ,మోరంపూడి వెంకటేశ్వరరావు ,కర్లపూడి సుబ్బారావు బాబు రావు కుమారుడు మోరంపూడి నిర్మల్ కుమార్ ,బాబురావు సోదరుడు మోరంపొడి గోపాలరావు , సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, మొద్దుల గూడెం పార్టీ శాఖ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య, సభ్యులు గుండు రామమూర్తి, ఎస్కే నభీ, ఈలప్రోలు బిక్షం, కూసం పూడి రవి కుమార్,బాబురావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే బిఆర్ఎస్ లక్ష్యం

## నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ

*భద్రాచలం ,డిసెంబర్, 6(ప్రజాజ్యోతి ):*



అంబేద్కర్ ఆశయ సాధన బిఆర్ఎస్ లక్ష్యమని నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ అన్నారు . భారత రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా... భద్రాచలం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం అయన మాట్లాడుతూ ..భారతదేశ చరిత్రలోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రసచివాలయానికి 156అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ దే అని అన్నారు . భారత రాజ్యాంగంలో నిర్మించినటువంటి అంశాలన్నీ తూచా తప్పకుంటా కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర 10సంవత్సరాల పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు, అట్టడుగు స్థాయి ఉన్నటువంటి దళితులకు , గిరిజనులకు, ముస్లిం మైనారిటీలకు వెనుకబడిన తరగతుల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఫలాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈనాటి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్లి బొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట్టా ముంచారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉందో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని . అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటాంమని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు.. కోటగిరి ప్రబోధ్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహారావు, అంబటి కర్ర కృష్ణ, గుంజా ఏడుకొండలు , అయినాల రామకృష్ణ, పసుపులేటి రమేష్, నానిపల్లి శ్రీను, యువజన విద్యార్థి మండల సంఘ నాయకులు, బద్ది బాబి, డానియల్ ప్రదీప్,అంబటి కర్ర రవివర్మ, కొలిపాక శివ, గోళ్ళ గణేష్, రాహుల్, సోంపాక మధు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులతో వెట్టిచాకిరా.... హతవిధి

*కొత్తగూడెం కలెక్టరేట్ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)*

పాల్వంచ మండల పరిధి లోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకులం లో చదువుతున్న విద్యార్థు లతో గత నాలుగు రోజులుగా వెట్టిచాకిరీ పనులు చేయించడం వైరల్ గా మారింది. జాతీయ రహదారి పక్కనే గురుకులం ఉండటంతో ప్రహరీ గోడ వెంబడి భారీగా పెరిగిన ముళ్లకంపలు, చెట్లకొమ్మలను తొలగించారు. గత నాలుగు రోజులుగా విద్యార్థులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తరగతులను వదిలి, ఇతరత్ర పనులు చేయడం పలు ఆరో పణలకు దారి తీస్తోంది. చదువు కోసం వచ్చిన విద్యార్థుల తో ఇలాంటి పనులు చేయించటం ఏమిటా అని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



# సిపిఎం నాయకులు లాకావత్ శ్రీను మృతి

## స్వగ్రామంలో విషాదం... పలువురు నివాళులు.



*జూలూరుపాడు, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి )*

సిపిఎం యువ నాయకులు శ్రీను గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు,విషయం తెలుసుకున్న పలువురు నాయకులు,లాకావత్ శ్రీను ఇంటికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సౌమ్యుడు అందరితో కలిసి మెలిసి తిరిగేలాకావత్ శ్రీను అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు అలాంటి మంచి మనిషి మరణ వార్త కలించి వేసిందన్నారు అందరినీ పలకరించి మంచి చెడులు గురించి పలకరించేవాడని అందరితో కలిసి పోయేవాడని పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అని,కోని ఆడారు శ్రీనుపార్థివ దేహానికి నివాళులర్పించిన వారిలోరాష్ట్ర నాయకులు కాసాని. ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు. కనకయ్య సిపిఎం మండల నాయకులు యాసా నరేష్, గార్లపాట వెంకటి గూగులొత్ ఇస్రా, సిపిఐ నాయకులు గుండెపిన్నీవెంకటేశ్వర్లు చాంద్ పాషా, వంశీ , స్నేహితులు బండ్ల మధుసూదన్ రావు మూడు చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )*

మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఆటో కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని సిఐటియు పట్టణ కన్ను ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ ల వద్ద ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోలు కిరాయిలు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతూ ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టిన నేపథ్యంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చింది గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ ఆ హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. అంతేకాకుండా ఆటో కార్మికులకు ఎన్నో ఏళ్లుగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్ని సంఘాలు ,జేఏసీ,గా ఆందోళన పోరాటాలు చేసిన ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ వెల్ఫేర్ బోర్డు హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం లేదని అన్నారు. నెలలో 30 రోజులు ఆటో నడిపిన కనీసం ఇన్సూరెన్స్ బ్రేక్ చేయించుకోవడానికి కూడా సరిపోయే కిరాయిలు రావడం లేదని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు ఆటో కార్మికుల బాధలను సమస్యలను అర్థం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రజలు కూడా అర్థం చేసుకొని ఈ బందుకు సహకరించాలని నర్సారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు, సంతోష్, లక్ష్మణ్ ,రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు ఆధ్వర్యంలో మహనీయుడి వర్ధంతి వేడుకలు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )**

అస్పృశ్యత అంటరాని తనం నుండి విముక్తి కల్పించిన మహానీయుడు ,బడికి గుడికి దూరం చేసిన సమాజంలో బడికి గుడికి దగ్గర చేసి లోనికి వెళ్లేలా చేసిన మహనీయుడు, రాజ్యాంగ హక్కుల రక్షణతో సమాజాన్ని కాపాడిన మహనీయుడు, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క 68వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ సెంటర్ లొ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎస్సీ ఎస్టీలకు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు అటెండర్ నుండి ఐఏఎస్ అధికారి వరకు ఉద్యోగ భద్రత కల్పించిన మహాదాత, స్త్రీల హక్కుల కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి,చిట్టా చివరి వ్యక్తి కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,ఎస్సీ ఎస్టీలకు ఈ మాత్రం భద్రత ఉందంటే అది ఒక అంబేద్కర్ దయ, వారి జ్ఞానం, వారి కల్పించిన హక్కులే అని అన్నారు.ఈ సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీ వాసులకు పండ్లు పంపకం నిర్వహించరు.

## యూత్ కాంగ్రెస్ నూతన సభ్యులకు సన్మానం



**టేకులపల్లి, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:**

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మూడు పవన్ , ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ గణేష్, భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా భూక్య ఈశ్వర్ నాయక్ ఆన్లైన్ ద్వారా ఎన్నుకున్న వారిని ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నుకోడానికి కృషి చేసిన మిత్రులు, శ్రేయోభిలాషిలు, సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి పాటుపడుతూ, పని చేస్తాం అని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్,జిల్లా మహిళా ఉపాధ్యాయులు మండల రజిని, ,మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్,మాజీ మండల నాయకులు ఈది గణేష్, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, నర్సింగ్ లక్ష్మయ్య, మధు,బన్నీ, కోటి, విజయ్, మురళి, బికులాల్,సుదీప్,సర్దార్,బానోతురవి,కోరంహనుమంతు,మధుబాబు,రజియా బేగం, సరిరాం,బొడ్డు అశోక్, శివ, ఉద్దై, సునీల్, గోవర్ధన్, కోటి, సురేందర్, వెంకట్, మంగీలాల్, వెంకన్న, చందర్ సింగ్, ఈశ్వర్, పవన్, గణేష్, శేఖర్, రాందాస్, కళ్యాణ్, క్రాంతూ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ

– త్యాగాలతో నిర్మితమైన సిపిఐకి ఎదురు లేదు

– ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం

– కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి

– పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ

– రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

– 50 కుటుంబాలు సిపిఐలో చేరిక



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి ):**

పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని,సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక పాత పాల్వంచ బొడ్రాయి సెంటర్ లో జరిగిన సీపీఐ 1వ, 2వ వార్డ శాఖల సమావేశం ఎస్ఏ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ ఐదివందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారం కోసం, పార్టీ పటిష్టతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని నాయకత్వంలో నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పాత పాల్వంచ కు చెందిన 50 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం,పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వర రావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె జానీమియా, రాజు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, వై వెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, ఆవుల సతీష్, జకరయ్య, జ్యోతుల రమేష్, కృష్ణ, కరీం, మస్తాన్, లక్ష్మి, పద్మ, రమ, రహీం పాల్గొన్నారు.

## వైభవంగా రాజా తూము లక్ష్మీనరసింహదాసు జయంతి

–ఆలయ మాడవీధుల్లో గిరిప్రదక్షిణ



**భద్రాచలం, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో రాజా తూము లక్ష్మీనరసింహదాసు 234వ జయంతిని ఆలయ అర్చకులు, వేదపండితులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. దశవిధ ఉత్సవాల రూపకర్త.. స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ నుంచి రాత్రి పవళింపు సేవ వరకు పలురకాల ఉత్సవాలు ఏర్పాటు చేసి ఆ ఉత్సవాలకు తగినటువంటి కీర్తనలను రచించిన తూము లక్ష్మీనరసింహదాసు జయంతిని వైభవంగా నిర్వహించారు. తొలుత లక్ష్మీనరసింహదాసు చిత్రపటానికి అభిషేకం నిర్వహించి గిరిప్రదక్షిణగా ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం విస్తా కాంప్లెక్స్ వద్దకు ప్రదర్శనగా వెళ్లి ఆయన విగ్రహానికి అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహదాసు జయంతిలో భాగంగా ఆయన కీర్తనలను ప్రాచుర్యంలోకి తెస్తున్న ప్రముఖ సినీగాయకుడు నేమినేని పార్ధసారధిని ఆలయ ఉద్యోగులు, అర్చకులు సన్మానించారు. ఆలయంలోని ప్రాకార మండపంలో లక్ష్మీనరసింహదాసు భక్తి సంగీత కార్యక్రమాలను సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఏఈవో శ్రావణ్ కుమార్, ఈఈ రవీందర్, ఏవో భవానీకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, అర్చకులు, ఆలయ ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్త వాహనం

**జూలూరుపాడు, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి )**



జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 102 వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది, ఇటీవల ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్సీలకు కొత్త వాహనాలను కేటాయించారు అందులో భాగంగానే జూలూరుపాడు పీహెచ్సీకి 102 కొత్త వాహనాన్ని కేటాయించడంతో ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేశ్వర్లు శుక్రవారం తన సిబ్బందితో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 108 ,102 నర్సింగ్ స్టాప్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, డిసెంబర్ 06,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 58వ వర్ధంతి సందర్భంగా సులానగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు అర్పించారు. టేకులపల్లి ఎంపీడీవో ఆఫీస్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ నాయకులు లక్కినేని శ్యాంబాబు, పోషలు , ఇస్లావత్ రెడ్యానాయక్ ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అప్పారావు బానోత్ కిషన్ నాయక్ చీమల సత్యనారాయణ కుమ్మరి కిరణ్ కుమార్, సురేందర్ నాయక్ ,బానోత్ రవి ,నాగేందర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నివాళులర్పించడం జరిగినది.

## బ్యాంకు పథకాలపై కళాకారులచే అవగాహన కార్యక్రమం



**టేకులపల్లి, డిసెంబర్06, ప్రజాజ్యోతి :**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఒకటో తారీకు ఒకటో నెల 2025 కొత్త సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు గా మారుతుంది అని కళాజాత బృందం సులానగర్ గ్రామ సర్పంచ శివ ఆధ్వర్యం లో ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ వీరన్న , ఉపేంద్ర, జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మెజీషియన్ జానపద గీతాలు కామెడీ జోడించి ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా ప్రధానమంత్రి సురక్ష బీమా ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ హోటల్ పెన్షన్ పథకం సైబర్ నేరాలు మైక్రో ఫైనాన్స్ ప్రైవేటు కంపెనీలు ప్రైవేట్ ఫైనాన్స్ చీటి పాటలు డబ్బులు తీసుకుంటే వడ్డీకి వడ్డీ పడి మనల్ని మోసం చేస్తారు అని ఆఫీసర్ వీరన్న వివరించారు దీనితో పాటు రైతులు సకాలంలో రుణాలు కట్టండి వడ్డీ రాయితీ పొందండి మహిళలు సకాలంలో డబ్బులు కడితే సంఘాలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు కళాజాత ప్రదర్శన జరిగింది కళాకారులు విభూతి బ్రదర్స్ కల్చరల్ సొసైటీ విభూతి శ్రీనివాసరాజు వై చిరంజీవి పాల్గొన్నారు.

# గిరిజన వంటకాలను కొనుగోలు చేసి జీవనోపాధికి తోడ్పాటు అందించాలి

## -ఐటీడీఏ పీవో రాహుల్

*భద్రాచలం, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ):*



ఆరోగ్యాన్ని ఇచ్చే గిరిజన వంటకాలకు సంబంధించి ఆహారపదార్థాలు తయారుచేసి విక్రయిస్తున్న వాటిని ప్రతిఒక్కరూ కొనుగోలు చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గోపాలకృష్ణ థియేటర్ వద్ద ఓంశక్తి మల్టీప్రోడక్ట్స్ ఐటీడీఏ సహకారంతో నెలకొల్పిన వివిధ ఆహారపదార్థాల షాపులను ఆయన పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపులో అవిసెలడ్డు, రాగిలడ్డు, నువ్వుల లడ్డు, గోరి మిఠాయి, చెక్కలు, ఇప్పపువ్వు, తేనె ఇతర పౌష్టికాహారమైన ఆరోగ్యాన్నిచ్చే తినుబండారాలను ఆయన పరిశీలించారు. అనంతరం పీవో మాట్లాడుతూ గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి కల్తీలేని సహజంగా దొరికే జొన్నలు, రాగులు, తేనె, ఇప్పపూలు, ఇతర ఆకుకూరలకు సంబంధించిన ఆహారపదార్థాలు వారే సొంతంగా తయారుచేసి అమ్మకాలు జరిపి ఆర్థికంగా లబ్ధిపొందడం అభినందనీయమన్నారు. సరసమైన ధరల్లో వీటిని విక్రయించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ధరల జాబితాను షాపు ముందు పట్టిక ద్వారా ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓంశక్తి మహిళా గ్రూప్ సభ్యులు సుధారాణి, కమల, వసుంధర, విజయదుర్గ, సీతారామ లక్ష్మి, అనసూర్య, రాజ్యలక్ష్మి, సీహెచ్.కమల, శీలం దుర్గ, వెంకట లక్ష్మి, తిరుపతమ్మ, కృష్ణవేణి, జయమ్మలు పాల్గొన్నారు.

## గిరిజన బీఈడీ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి

*భద్రాచలం, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ):*



పట్టణంలోని గిరిజన బీఈడీ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వీర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశం గర్వించదగిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని ప్రతి ఏడాది మహాపరినిర్వాన్ దివస్ జరుపుకుంటున్నామని, దేశంలో అణగారిన వర్గాల ఆర్థిక సామాజిక, సాధికారతకు అంబేద్కర్ చివరి వరకు పోరాటం చేశారని గుర్తుచేశారు. మారుమూల గిరిజన విద్యార్థులు ఇంతటి అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణ పొందడానికి రాజ్యాంగం ద్వారా కలిగిన అవకాశమేనని, అందుకు మనమంతా ఆయనకు రుణపడి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




*ఇల్లందు, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:*

భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సాధించిన ప్రగతి, ప్రజలకు సమన్యాయం, రిజర్వేషన్లు కలిగిన ప్రయోజనాలు, విద్యార్థులు అంబేద్కర్ బాటలో నడిస్తే కలిగే ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నీరజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ



*భద్రాచలం, డిసెంబర్ 6, (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ. 5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, అరగింపు, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు

*ఇల్లందు టౌన్, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:*



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సందర్భంగా ఇల్లందు పట్టణంలోని స్థానిక జైకె కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మల మహానాడు డివిజన్ అధ్యక్షులు కాలె పుల్లయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎన్నో త్యాగాలతో తన కుటుంబ సభ్యులను కోల్పోయి త్యాగాలతో వ్రాయబడ్డ రాజ్యాంగం ఈ రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొందరి అగ్రకులాల పెత్తందారులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రిజర్వేషన్ కూడా తీసివేయటానికి, ఈ రిజర్వేషన్ ను టైం బాండ్ పెట్టడానికని, క్రిమిలేయర్ ను తీసుకురావడానికి చేస్తున్న కుట్ర అనీ దళిత వర్గం భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. జ్ఞాన సుందరం, గూడా బాబురావు, పండుగ ప్రసాద్, వేమూరి సాల్మన్ రాజ్, అబ్బూరి సునీల్, బాణాల శీను, గడ్డి శ్రీను, దైద దేవరాజ్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంఈఓ కు ఘన సన్మానం



*చంద్రుగొండ, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ):*

చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాలకు ఎంఈఓ గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన సత్తెనపల్లి సత్యనారాయణ చంద్రగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి చంద్రగొండ జిల్లా ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఉమ్మడి చంద్రుగొండ మండలంలో 13 సంవత్సరాల సుదీర్ఘంగా ఎంఈఓ గా పనిచేసిన సత్తెనపల్లి సత్యనారాయణ ఉపాధ్యాయులకు అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ వారి సాధక బాధలను తెలుసుకుంటూ వారితో పని చేయించుకుంటూ చంద్రుగొండ మండల ప్రజలతో పాటు అధికారుల మన్ననలు పొందారు. అదేవిధంగా ఉత్తమ జిల్లా ఎంఈఓ గా సైతం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకున్నారు. పదవ తరగతి పరీక్షల సమయంలో అటు విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా సలహాలు ఇచ్చారని ఉమ్మడి చంద్రుగొండ మండల జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు ఆయనను కొనియాడారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టుగా దానిని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయుల సహకారంతో పనిచేశారని, హరితహారం లో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో సైతం చురుకుగా పాల్గొని పలువురికి ఆదర్శంగా నిలిచారని వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకునే ఆయనను జిల్లా ఉత్తమ ఎంఈఓ గా ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంఈఓ గా సత్తెనపల్లి సత్యనారాయణ పెనుబల్లి మండలం కు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎంఈఓ ఎం సత్యనారాయణ, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, తోపాటు గతంలో ఆయన తోటి పనిచేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంజీవరావు, మూర్తి, మధుసూదన్ రావు, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ వీరన్న పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల బాట



*ఇల్లందు, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:*

బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం గురుకుల బాట కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎన్. ఎన్. రాజు, జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్విలు మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థులు చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. విద్యావ్యవస్థపై రేవంత్ సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రంలోని గిరిజన గురుకులాల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 48 మంది విద్యార్థులు మృత్యువాత పడగా అసలు గురుకుల పాఠశాలల్లో ఏం జరుగుతుందని తెలుసుకునేందుకు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకులాల బాట చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు లోపలికి వెళ్ళనీయకుండా సిబ్బంది గేటుకు తాళాలు వేశారు. కనీసం గేట్లు తెరవకుండా నిర్లక్ష్యపు సమాధానం తెలియజేస్తూ అహంకారపూరిత సమాధానాన్ని ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులలో ఇన్ని జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇంకా ఎన్నిరోజులు మా పిల్లల బతుకులతో ఆడుకుంటారని విమర్శించారు. మీకు విద్య వ్యవస్థ పైన చిత్తశుద్ధి ఉంటే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే ముఖ్యమంత్రి ఆలోచించి విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లేని కారణంగానే రాష్ట్రంలో విద్యావ్యవస్థ సర్వనాశనం అవుతుందన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండానే రేవంత్ సర్కార్ ఏడాది కాలంగా పరిపాలన కొనసాగించిందని, విద్యావ్యవస్థపై ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా గురుకులాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, రాహుల్ గౌడ్, అఖిల్, మహర్షి, వినయ్ గౌడ్, ముకేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం నేతలారా.... మీరెక్కడ?

### మావోయిస్టులను చంపితే గొంతెత్తే మీకు ఆదివాసీలు, దళితులు కనబడరా?

### మావోయిస్టులతో పౌర హక్కు సంఘం నేతల సంబంధం ఏమిటి?: దళితులు, ఆదివాసీలు



**చర్ల, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

అమాయక ఆదివాసీలను, దళితులను, పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో, మావోయిస్టులు అమాయక ప్రజల పట్ల అరాచకాలు సృష్టిస్తుంటే పౌర హక్కుల సంఘం నేతలు ఎక్కడున్నట్లు? అంటూ మావోయిస్టులు చేస్తున్న హత్యలకు నిరసనగా ఆదివాసీలు ,దళితులు శుక్రవారం చర్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ప్రధాన రహదారిపై సుమారు 1000 మంది దళితులు ఆదివాసీలు ప్లకార్డులు చేత బూని భారీ జన సందోహంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మావోయిస్టులారా ఇది మీకు తగునా! అమాయకపు ఆదివాసీలను దళితులను ఇన్ ఫార్మర్ల నెపంతో చంపడం ఎంతవరకు సమంజసం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పౌర హక్కు సంఘం నేతలు మావోయిస్టులకు ఏదైనా జరిగితే గొంతెత్తే మీరు అమాయక ఆదివాసీలకు ఏమి జరిగినా మీరు పట్టించుకోరా? ఆదివాసీలను దళితులను చంపడమే మావోయిస్టుల లక్ష్యమా? మీరు గొంతు ఎత్తి ప్రశ్నించే హక్కు మీకు లేదా? అలాగైతే పౌర హక్కుల సంఘానికి మావోయిస్టులకు ఉన్న సంబంధం ఏమిటి? అంటూ నినాదాలు చేస్తూ చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వద్దకు ప్రదర్శన నిర్వహించి చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కారులు పౌర హక్కుల సంఘాల నేతల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.

## నాటు కోడి పిల్లల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, డిసెంబర్06, ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలంలోని తుమ్మలచేలక స్టేజిలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కోడి పిల్లలను పంపిణీ చేశారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 61 మంది మహిళలకు గాను 2000 వేల పిల్లలను పంపిణీకి సిద్ధం చేశారు. ఎంపిక చేసిన మహిళలకు ఒక్కొక్కరికి 33 పిల్లలు చొప్పున పంచుతారని మహిళా శక్తి అధికారి సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు దేవా నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల నాయకులు ఈది గణేష్, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, మధు, బికులాల్, సుదీప్, సర్దార్, బానోతు రవి, కోరం హనుమంతు, మధుబాబు , రజియా బేగం, సరిరాం, బొడ్డు అశోక్, శివ, ఉద్దె, రావూరి సతీష్, సునీల్, గోవర్ధన్, కోటి, వెంకన్న, చందర్ సింగ్ ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### – మహోన్నత కీర్తి శిఖరం బి. ఆర్. అంబేద్కర్

### – కాంగ్రెస్ మండల అధ్యక్షులు : పీరినాకి నవీన్



**మణుగూరు, డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి ):**

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అధ్యక్షతన శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీరినాకి నవీన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అని గుర్తు చేశారు. పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడిని మనసార స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ నేపథ్యంలో అయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈరోజు మన దేశం ప్రశాంతమైన వాతావరణంలో జీవించాటానికి అయన రూపకల్పన చేసి రచించిన రాజ్యాంగం అని హితవు పలికారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నాయకులు కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, రహీంపాషా, రవీందర్, ఆవుల సర్వేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, గోరంట్ల కనకయ్య, పాల్వంచ రాములు, దొడ్డపనేని మధు, నాగేశ్వరావు, అప్పారావు, అబ్దుల్లా, శ్రీను, యాకూ అలీ, త్రిమూర్తి, వెంకట్రావు, గౌతమీ, నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



**చర్ల, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి )**

అంతర్జాతీయ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల ప్రాంగణంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కాలేజీలోని లెక్చరర్ ల బృందం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నరేందర్ మాట్లాడుతూ, స్త్రీల సమానత్వం కోసం రాజ్యాంగంలో హక్కు కల్పించిన ఏకైక వ్యక్తి అని, హిందూ కోర్ ముసాయిదా బిల్లును ప్రవేశ పెడితే, అది ఆమోదానికి నోచుకోలేదని మంత్రి పదవికి రాజీనామా చేసి మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన మొట్టమొదటి వ్యక్తి అని, అంబేద్కర్ అంటే కేవలం దళిత అనగారిన వర్గాల వారి కోసం కాకుండా భారతదేశంలోని ప్రజలందరికీ వర్తించేలా రాజ్యాంగంలో ఆర్టికల్ ను పొందుపరిచిన మేధావి అంటూ ఆయనను కొనియాడారు. భారతదేశంలోని అన్ని కులాల అన్ని మతాల ప్రజలు పొగడగల ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ల బృందం ఎన్ వెంకన్న, ఇస్సారపు అమృత రావు, నాగ సాయి, గంగరాజు, వెంకటేశ్వరరావు, దీప, విజయ, అరుణ, హరీష్ బాబు, వీర్రాజు, సమ్మయ్య, గిరి ప్రసాద్, రామారావు, బాబు, జాన్ వెస్లీ, లక్ష్మీనారాయణ కృష్ణమోహన్, వీరభద్రం, కృష్ణ, విక్రమ్ లు పాల్గొన్నారు.

## 90 రోజుల విద్యా ప్రణాళికను అనుకరిస్తే 100 శాతం ఉత్తీర్ణత



**ఇల్లందు, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:**

విద్య శాఖ కమిషనర్ ఇచ్చిన 90 రోజుల విద్యా ప్రణాళికను అనుకరిస్తే 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి డ్రగ్స్, మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని కోరారు. విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడికి లోనైతే కళాశాలలో ఉన్న స్టూడెంట్స్ కౌన్సిలింగ్ ఇచ్చేవారిని కలవాలన్నారు. అంతేకాకుండా దగ్గరలో ఉన్న మానసిక నిపుణలతో విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని తెలిపారు. అనంతరం అధ్యపకులతో సమావేశమై కమిషనర్ ఇచ్చిన 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను తయారు చేసి పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులకు అనేక సూచనలు చేశారు. అనంతరం కళాశాల రికార్డ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నీరజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**ఇల్లందు, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:**

భారతరాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం మాదిగ జేఏసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి మాదిగ జెఏసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన భారతరత్న డా. బిఆర్. అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా సీనియర్ నాయకులు ఇసుకల వెంకన్న, మాచర్ల విజయ్, మేకల రమేష్, పోషాలు, బాస్ పాక రవి, మురళి, రాజు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన విద్యుత్ శాఖ

### నష్టాలు, లాభాలు ,జాగ్రత్తలపై పలు సూచనలు



**జూలూరుపాడు, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి )**

జూలూరుపాడు మండలం రామచంద్రపురం గ్రామంలో విద్యుత్ శాఖ టెక్నికల్ ఇంజనీర్ కృష్ణ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది పొలంబాట పట్టారు. ఈ సందర్భంగా రైతులకు డివిజనల్ ఇంజనీర్ పలు సూచనలు చేశారు రైతులు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవటం వలన కలిగే ఉపయోగాలు, ఆటో స్టార్టర్లు పెట్టుకోవటం వలన కలిగే నష్టాలు మరియు మోటార్లు ఆన్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేటం జరిగినది. అక్రమంగా నడుపుతున్న వ్యవసాయ మోటార్లు నడుపుతున్న రైతులు విద్యుత్ శాఖ అధికార్లకు డబ్బులు చెల్లించి రశీదు తీసుకొని సర్వీస్ రెగ్యులరైజ్ చేసుకోవలసిందిగా సూచించినారు. ఈ కార్యక్రమం లో ఏ.డి.ఈ.రవికుమార్, ఏ.ఈ.సతీష్, ప్రవీణ్, సబ్ ఇంజనీర్ మరియు విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పోశారు... మరిచారు ...



**ఇల్లెందు, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:** సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లెందు ఖ్యాతిని అందరికి తెలిసేలా సింగరేణి యాజమాన్యం మండలంలోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీ కరెంట్ ఆఫీస్ చౌరస్తాలోని డివైడర్‌పై సింగరేణి కార్మికుల ప్రతికలను ఏర్పాటు చేశారు. ఆ ప్రతికలను ఏర్పాటు చేసేందుకు సదరు కాంట్రాక్టర్ పనుల కోసం రోడ్డుపై కంకర పోయించి పనులు పూర్తి చేశారు. పనులు పూర్తై ప్రారంభోత్సవం చేసుకోని సుమారుగా 10రోజులు కావస్తున్న ఆ కాంట్రాక్టర్ రోడ్డుపై ఉన్న కంకరను ఇంకా తొలగించకపోవడం ప్రజలకు శాపంగా మారిందనే చెప్పొచ్చు. దీంతో వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ భారీ వాహన టైర్ క్రింద ఆ కంకర రాయి పడి ఎగిరి ఎవరిమీద పడిన వారి ప్రాణాలకు రక్షణ లేదనేది వాస్తవం. ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో అర్థం కానీ పరిస్థితి. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగక ముందే రోడ్డుపై ఉన్న ఆ కంకరను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## హామీల అమలులో కాంగ్రేస్ ప్రభుత్వం విఫలం

### సంబరాల పేరుతో కాంగ్రేస్ నాయకుల ఆర్భాటమే ప్రజలకు ఒరిగిందేమి లేదు

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ జెట్పిటిసి సున్నం నాగమణి



**ములకలపల్లి, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:** ఆరు గ్యారెంటిల హామీలతో ప్రజల్లోకి వెళ్లి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి, మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి లు అప్పారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ జెట్పిటిసి సున్నం నాగమణి, మండల మోరంపూడి అప్పారావులు పాల్గోని మాట్లాడారు. ప్రజలకి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రభుత్వం సంబరాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఏ పథకాలు అమలు చేసారని ప్రజలు సంబరాలు జరుపుకోవాలని ప్రశ్నించారు. సంబరాలు కాంగ్రెస్ నాయకులకే గాని తెలంగాణ ప్రజలకు కాదని ఎద్దవా చేశారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది గడుస్తున్నా ఆర్టీసీ ప్రయాణం మినహా గృహజ్యోతి, 500 వంట గ్యాస్, రూ రెండు లక్షల రుణ మాఫీ వంటి పథకాలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, రైతు భరోసా , రూ 4 వేల పింఛను, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, వంటి పథకాలు ఇంకా అమల్లోకి రాలేదన్నారు. ఇచ్చిన హామి ల ప్రకారం ఆరు గ్యారెంటిలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెప్రోమణి, బీఆర్ఎస్ నాయకులు బండి కోమరయ్య, శనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, పుష్పాల హనుమంతరావు, బైటి రాజేష్, పుష్పాల సాయి, గడ్డం నటానియేల్, తానం కృష్ణ, గోలి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకై పాటుపడదాం



**చర్ల, డిసెంబర్ 6 ( ప్రజాజ్యోతి )** బడుగు బలహీన బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అటువంటి మహానీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఎంపీడీవో కనపర్తి ఈదయ్య టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షులు రుంజ రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో కే ఈదయ్య, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతికతదితర రంగాలలో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబా సాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని అన్నారు. అటువంటి మహనీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి టి సురేష్, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడల్లి గణపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీమలమర్రి మురళీకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మాల మహానాడు నాయకులు తడికల లాలయ్య, కొంగురు రమణారావు, దొడ్డ ప్రభుదాసు, కొంగూరు నరసింహారావు, మోతుకూరి ప్రభాకర్, ఇప్ప ప్రభుదాసు, తోట మల్ల కృష్ణారావు, తోట మల్ల గోపాలరావు, కొంగురు సత్యనారాయణ, వెంకట్, పొగాకు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### చర్ల సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో

చర్ల అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం నాయకుడు బందెల చంటి అధ్యక్షతన. జరిగి న ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం మండల కమిటీ సభ్యురాలు ఉడుగుల షారోను అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు అందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మ చ్చ రామారావు, ఉడుగుల షారోనులు మాట్లాడుతూ భారతదేశ తలరాతను మార్చిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , అన్నివర్గాల ప్రజలకు రిజర్వేషన్ల పేరుతో హక్కులు సాధించుకునేలా అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని మన చేతిలో పెట్టారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పామర్ బాలాజీ సిపిఎం పార్టీ సభ్యులుకురసం రాంబాబు ఇసంపల్లి రమేష్‌శ్యామల వెంకటేశ్వర్లు పెద్దారపు శ్రీను లాలయ్య గంగయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు వితరణ




**టేకులపల్లి, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి :** మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గ్రామ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వృద్దులు పది మందికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హత్తిరామ్ టీఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధనకార్యదర్శి వి.రమేష్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సంక్షేమ సంఘం నాయకులు గుగులోత్ రవి, బాలు, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, లాల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



**భద్రాచలం, డిసెంబర్ 6( ప్రజాజ్యోతి ):** ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా తోటి విద్యార్థినీలను మంచివారితో స్నేహం చేసుకొని చదువు పట్ల మక్కువ చూపించి అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఇల్లందు మండలం భూపేష్ నగర్ తండ గ్రామానికి చెందిన వాంకుడోత్ వర్షిని, భద్రాచలం గురుకులం కళాశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి, 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి, ఇంటర్మీడియట్ సిరోల్లో సి ఓ ఈ లో చదివి జేఈఈ మెయిన్స్ ఎంట్రెన్స్ రాసి 72 మార్కులతో ఉత్తీర్ణత పొంది 3067 ర్యాంకు రావడంతో చత్తీస్గఢ్ రాష్ట్రం ఎన్ ఐ టి రాయపూర్ ఇంజనీరింగ్ లో సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఈ విద్యార్థి రెండవ సంవత్సరం మైనింగ్ ఇంజనీరింగ్ చదువుతున్నదని, గిరిజన సంక్షేమ శాఖ తరపున ల్యాప్టాప్ ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన ఆమెకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు తల్లి భారతి సమక్షంలో ల్యాప్టాప్ ను అంది ంచి, ఈ విద్యార్థిని పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకు రాయపూర్ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సులో రావడం సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థికి అభినందిస్తూ భవిష్యత్తులో తాను అనుకున్నది తప్పకుండా సాధించాలని ఆయన ఆశీర్వదిస్తూ, ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి పై చదువులు చదవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు విద్యార్థి తల్లి భారతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి :** మండలంలోని సూలనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, ఆస్పత్రికి వచ్చే పేషెంట్స్కు తగిన వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని పెంచాలని ఆస్పత్రి సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మాజి సర్పంచ్ రెడ్యానాయక్, రాందాస్, నర్సింగ్ లక్ష్మయ్య, ఇది గణేష్, పోశాలు, రవి, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.